పరమాణు నిర్మాణము - అద్భుతం

పల్లవి : పరమాణువా !
విభజనకు లొంగవా ! ॥పరమాణువా॥
నీ లోపల
ఇంకా కణాలున్నవా
చేతిలోకి చిక్కవు నిన్నెలా పట్టడం
కంటికి కనిపించవు నిన్నెలా చూడడం ॥చేతిలోకి॥
అద్భుతము - నిర్మాణమూ ॥2॥ ॥పరమాణువా॥

చరణం: మధ్యలోన కేంద్రకమట
దానిలోనే భారమట ॥మధ్యలోన॥
ధనావేశమంతా
అందులోనే దాగున్నదట
కేంద్రకములో
ప్రోటాన్ల మధ్య వికర్షణను
తగ్గించుటకున్నవి
ఆవేశ రహిత న్యూట్రానులు ॥కేంద్రకములో॥
అద్భుతము - నిర్మాణమూ ॥2॥ ॥పరమాణువా॥

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

చరణం: కేంద్రకము వెలుపల
ఉన్నాయి ఎన్నో కక్ష్యలంట ॥కేంద్రకము॥
ప్రతి ఒక్క కక్ష్యకు
నిర్ధిష్ట శక్తి ఉన్నదట
కేంద్రకమూ చుట్టూ
స్థిరమైన కక్ష్యలలో
ఎలక్ట్రాన్లు తిరుగును
నిర్ధిష్ట శక్తి తోటి ॥కేంద్రకమూ॥
అద్భుతము - నిర్మాణమూ ॥2॥ ॥పరమాణువా॥

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

కాన్సెప్ట్ మరియు సహకారం
P.BHANU CHANDRA MURTHY - 8121445688
SA(PS) – A.R.MUNICIPAL HIGH SCHOOL
PERALA - CHIRALA - PRAKASAM DISTRICT.